# ఒంటి స్తం...
## ఒకటిన...
-గోవిందరా...

పెద్ద

(గతసం...

తెల్లవారిన పక్కింటి చిట్టెమ్మవచ్చి "రంగమ్మా కాసిని పాలువుంటే ఇస్తావూ" అంటూ తయారైంది.

"రంగమ్మా గింగమ్మా ఇక్క డెవరూలేరు... ఈ సారి గనక అలా పిలిచావంటేనా ...... జాగ్రత్త" అన్నాను అంతే తోక ముడిచి పెట్టింది.

"అలా అందరితో పోట్లాట పెట్టుకుంటే యెలా...మీ సూతుల పాడనుకున్నావా' మెల్లగా మందలించాడు.

"అవు...అవు...పెద్ద హైదరాబాదయితే యెవరికి గొప్ప. మన వద్ద...మంచికి మంచి... చెడుకి చెడు...తెలిసిందా. అనవసరంగా నే నెవర్నీ యెప్పుడూ ఒక్కమాట అనను. నన్ను ఒక్కమాట యెవరన్నా అన్నారా...ఇంక వాళ్ళకి ముప్పతిప్పలూ పెట్టి మూడుచెరువుల నీళ్ళు తాగిస్తా...తెలుసా యెందుకైనా మంచిది నువ్వు గుర్తు వుంచుకో." కన్ను తిప్పుతూ జడ ముందు వేసుకుని రాళ్ళ చామంతి బిళ్ళని గట్టిగా తిప్పుకుంటూ అంది.

కుడిప్రక్కన రాళ్ళ చంద్రవంక.. చెవులకి ముత్యాల జూకాలు జడకుచ్చులు పొట్టిగా గుమ్మటంలావుండే రంగనాయకిని ఎంత చూసుకున్నా తనివితీరటంలేదు సీతాపతికి. యెవ్వరినైనా సరే నిర్భయంగా చూస్తూ మాట్లాడేస్తుంది రంగనాయకి.

అసలు దీనికి భయంఅంటే తెలుసా! అనుకున్నాడు మనస్సులో.

"యేమండీ...మరీ...ఇందాక స్నానానికి వెళ్ళబోతుంటే ఆ శర్మగారి పెళ్ళాం...గబగబా అడ్డంవచ్చి.

"ఆగా మేం స్నానం చెయ్యాలి ..మా అందరివీ అయింతర్వాత మీరు" అంటూ తలుపు వేసుకోబోయింది...

'మేం యెందుకు ఆగాలి ..మీకుమల్లే మేం డబ్బు ఇవ్వటంలా మీకంటే యెక్కువే ఇస్తున్నాం. నాకు అర్జెంటు పనివుంది' రండి యివతలకి అంటే ఆవిడ విన్నదా ... రామాయణం మొదలెట్టింది.

చివరికి ఒక్కలాగులాగి ఇవతల పారేసి స్నానంచేసి వచ్చేశాను.

ఇంకచూడూ . ఆవిడ అరుస్తుంటే మిగతా వాటాలవాళ్ళు పోగైనారు.

నేను బయటికి రాగానే నా మీదకి వచ్చింది తిర్స్కారం చేస్తూ.

"యేం... వళ్లు...పొగరూ...ఈ వాటాలో ఏడేళ్ళబట్టి వున్నాం. నీలాంటి వాళ్ళని పదిమందిని చూశాను ఈ కళ్ళతో...మా ఆయనరానీ చెప్తా నీసంగతి" అంటూ.

మనిద్దరి తగూలో మధ్య మగాళ్ళని ఇరికిస్తావెందుకూ. ఆ చేసేది నువ్వే చెప్పు...నేను రెడీగా వున్నాను" అంటూ పమిటదోపి వెళ్ళేసరికి హడిలిపోయింది.

చంటివాడికీ బుజ్జిగాడికీ అంటూ రెండు గంటలు స్నానాల గది ఖాళీలేకపోతే నేను మంచోలా... మరి పాచి పట్టింది కాస్త గది కడిగించమంటే "నాకేం పనిలేదు" అన్నావే.. మరి... చెప్పండమ్మా సబబూ. ఎవ్వారు గా పవిత్రం చూపటానికి అని నేనంటుంటే "యేమో బాబూ మాకెందుకు" అంటూ అందరూ జారుకున్నారు విచిత్రం చూడవచ్చిన అమ్మలక్కలు.

అయినా ఆ రాకాసి విడుస్తుందా...

"వాళ్ళందరి పనులూ పూర్తి అయిన తర్వాతే ఆ నీళ్ళ గదిలో కాలుపెట్టాలట... ఇదే ఈఇంటి అలవాటుట. ఈ ఆర్డరు ఇంతకు ముందు యెవ్వరూ జవదాట లేదుట, ఇంటి ముసలాయన కూడా ఆవిడనే సపోర్టు చేస్తాడుట."

నా వళ్ళు మండిపోయింది.

"ఇదివరకు విషయం అనవసరం... మీకంటే అద్దె యెక్కువే ఇస్తున్నాం. మీకు మల్లె యెనిమిది పదిమంది సంతానం నలుగురు పెద్దవాళ్ళు వున్నారా మా యింట్లో నాకు తెలియక అడుగుతా— వరండా అంతా మీరే ఆక్రమించేసు కున్నారయ్యె. నిన్న మా ఆయన వస్తుంటే కనీసం అడ్డుగా వున్నావు గదా లేవన్నా లేచావా? జాగ్రత్త నీ బాబుతో చెప్పుకో అట్టే మాట్లాడావా మర్యాద దక్కదు" అన్నాను.

అంతే. లోపల దూరేసింది. రకరకాల తిట్లు వల్లిస్తోంది

"మనం యింటికి వెళ్ళగానే ఆ శర్మగారు వచ్చి అడిగితే యేం జవాబిస్తావ్?

"నాకేం తెలియదూ... మా ఆవిడనే అడగండి" అంటాను. నిన్ను గదిబైట వదిలి నేను లోపలికి వెళ్ళి తలుపు వేసుకుంటాను.

"నిజంగా" బిక్కమొఖం వేసింది రంగనాయకి.

"అమ్మగారి ధైర్యం ఇంతేనా?"


అర్ధం అయింది రంగనాయక్కి" మావారు బహు మంచివారు"రాగం తీసింది.

ఇద్దరూ నవ్వుతూ లేచారు ఇంటికి వెళ్ళటానికి

సీతాపతి తాళం తీస్తున్న చప్పుడుకి పక్కింటాయన పరిగెత్తుకు వచ్చాడు. చూడు మిస్టర్... అంటూ

రంగనాయకి గువ్వలాగా భర్తని అతుక్కుపోయింది.

"రంగా... నువ్వు లోపలికి వెళ్ళు... నేను మాట్లాడి వస్తాను" అంటూ "చూడండి... ఇది మీకు సప్రెటు పోర్షన్ కాదనే విషయం కాస్త



# ం మేడలో
# రగది

సీతాదేవి

గుర్తుంచుకుంటే మేము మాట్లాడవలసిన అవసరం వుండదు. వస్తా"

రంగనాయకి మనస్సు పరవశించింది. భర్త యిచ్చిన జవాబుకి.

లోపలికి వస్తున్న భర్తకి చిరునవ్వుతో స్వాగతం ఇచ్చింది. కాళ్ళూ చేతులూ కడుక్కొని భోజనం చేద్దాం అనుకుంటూ దాదాపు అర్ధ గంటపైన నిరీక్షించాడు. నీళ్ళ గదిలో పక్క ఇంటి ఆయన ముద్దుల తమ్ముడు గదిలోంచి వూడిపడి తేరా జాతో యమ్‌లో ట్రాన్సిస్టర్‌లో హిందీ సాంగ్స్ వింటూ ఈల పాట పాడుతూ మూడు గంటలు జరక మానేశాడు ఆ ప్రబుద్ధుడు. ఇంకొక అర్ధగంట పరీక్షించి మరి లాభంలేక సీతాపతి తలుపు దబదబా బాదాడు.

"యేమండోయ్. మాకు నిద్ర వస్తోంది." కాస్త మీరు బైటకి వస్తే చేతులూ కాళ్ళు కడుక్కొని భోజనం చెయ్యాలి.

అయినా వినిపించలేదు. ఆ పాటల పిచ్చి మహారాజుకి.

...కర్మ... ఆకలి మండిపోతోంది "నెత్తి మీద రెండు చేతులూ వేసుకుని కూలబడింది రంగనాయకి.

ఇంతలో క్రింది అంతస్తులో నుంచి కేకలు "అమ్మా ... అబ్బా ... అయ్యో" అంటూ అంతలోనే కిలకిలా నవ్వు.

"ఏమిటండీ .. అది" ఆకలి మరిచిన రంగనాయకి కళ్ళతోనే ప్రశ్నించింది.

"ఏమో" పెదవి విరుస్తూ చెప్పాడు జవాబు.

"అయ్యో ... అబ్బా... వుండండి..."

రంగనాయక్కి మరి ధైర్యం కపవయి "భయమేస్తోందండీ భర్తని గట్టిగా పట్టుకుంది.

"మధ్య నీకెందుకూ భయం ... "కొంటెగా అడిగాడు

"నిన్న నూ ఇలాగే వినిపించింది. రాత్రి సమయంలో. యేదో బాధ పడుతున్నట్లు మూలుగులూ .. అంతలోనే నవ్వులూ... ఏమిటండీ దెయ్యాల కొంప కాదుగదా .."

...ఇవి ... అసలు దెయ్యాలు కావు .. మనిషి దెయ్యాలు.. మన్నెం దెయ్యవులే భయపడకు నేనున్నాగా..." ధైర్యం నూరిపోస్తున్నా రంగనాయక్కి ఒళ్ళంతా చెమటలు పట్టి ధారగా కారుతున్నాయి

ఇంతలో మళ్ళీ క్రిందనించి భార్యా భర్తలిద్దరూ విరగబడి నవ్వుతున్నట్లు వినిపిస్తోంది.

"వి...స్స... నిజంగా ఆ... దయ్యాలే... లేకుంటే... ఆ... నవ్వేంటి" అంటూ క్రిందకి జారి పోయింది రంగనాయకి.

పాలబడి ... నవ్వుతూన్న ఆశబ్దంతో ఆ మూడంతస్తులూ మార్మ్రోగిపోయి మరికొంత సేపటికి లైట్లు ఆరిపోయినాయి.

* * *

"యేమండోయ్ శ్రీవారు ఓ మంచి మాట..."

ఆఫీసు నించే ఇంట్లో అడుగు పెడుతున్న సీతాపతికి రంగనాయకి ఆనందంగా స్వాగతం పలికింది.

"ఏమిటి విశేషం రాణీ గారు ఆనంద నృత్యం చేస్తున్నారు"

కాఫీ కప్పు అందుకుంటూ అడిగాడు.

యెంతో ప్రేమగా బూట్లువిప్పి భార్యా మణిని వుద్దేశించి.

"మా చిన్నాన్న కొడుకు గిరి లేడూ... అతను వస్తున్నానని మిమ్మల్ని బస్ స్టాండ్‌కి పంపమని ఉత్తరం రాశాడు. కాస్త వెళ్ళరూ. మన ఇలు అన్నయ్యకి తెలియదు కదూ"

"ఆజ్ఞ శిరసావహించక తప్పుతుందా" అంటూ తిరిగి బైటకెళ్ళాడు.

ఆటో" ఆగిన చప్పుడుకి "అన్నయ్యొచ్చాడూ" అంటూ పరుగెత్తి వచ్చిన రంగనాయక్కి భర్త నుదెవరో వెంటతీసుకు వస్తూ కన్పించి చికాకుగా పెంక్కి తగిలింది.

"మీ అన్నయ్య రావటం అబద్ధం... మా చిన్ని కొడుకు రావడం నిజం .. మురళీకృష్ణ... ఈ పూట చూస్తానంటూవచ్చాడు. పేరు మురళీయే గాని అందరం చిన్నా" అంటాం. అరె చిన్నా... ఏం—"టా టీ"— నవ్వాడు సీతాపతి.

చిన్నా బెరుగ్గా చూస్తూనే చేతులు జోడించాడు.

వుసూరుమంటూ లోపలికి వెళ్ళింది రంగనాయకి.

తెల్ల నిక్కరూ తెల్లషర్టూ నొక్కులకు పీలైన క్రాపులో చామన చాయలో పెద్ద పెద్ద కళ్ళతో ఆకర్షణగా వున్నాడు చిన్నా.

తలుపు సందులోంచి మరిదినే పరీక్షిస్తూ వుండిపోయింది రంగనాయకి.

అన్నగారి కోసం చేసిన ప్రత్యేకమైన పిండి వంటలు మరిదికి వడ్డించవలసి రావటం మహా బాధగా అన్పించింది రంగనాయక్కి.

* * *

యెంతో కష్టంగా గడిచి పోయినాయి రెండు రోజులు.

"ఇవ్వాళ ఆయితే పర్వేశా మరి ముగ్గురం క్యారియర్‌లో యెలా "వంట" పెట్టేసుకుందాం "అంటూ రెండు గిన్నెలు ఓ గరిటా యెరువుచ్చు






# ఒంటిస్తంభం మేడలో ఒకటిన్నరగది

తున్నాడు సీతాపతి. ఆసామానుతో వంటయెలాగో తెలియక "నా వల్లకాదు" అంటూ మొండికేసింది రంగనాయకి.

సీతాపతి ఇరుకున పడ్డాడు. అప్పటికే జేబు ఖాళీ అయింది. జీతం మరో పన్నెండు రోజులకి గాని రాదు. "యేంచేస్తావురా దేవుడా" అంటూ నెత్తిన చేతులుంచుకొని ఆలోచనల మీద ఆలోచనలు చేశాడు. దారీ తెన్నూ దొరక లేదు. ఇదంతా గ్రహించిన చిన్నా చిక్కు విప్పేశాడు.

"వదినా మీకు రాకుంటే నేను వండుతాను" అంటూ.

పళ్లు కొరుక్కుంది రంగనాయకి.

"దాంట్లో పురుగుపడింది...విషం...ఛీ... ఛీ" చిన్నా తనులేస్తూ అన్నగార్ని లాక్కెళ్ళి చెయ్యి కడిగించేశాడు.

నడుంమీద రెండుచేతులూ పెట్టుకుని చూస్తూ నుంచుంది రంగనాయకి. భర్తకి అసలు కట్టుకున్న భార్య యెక్కువా. ఈ చిన్నా యెక్కువా... వాలిముచ్చు వెధవ... అనుకుంటూ పాయసం గిన్నె కాలువలో గుమ్మరించేసింది. వాటితోపాటు అన్నంకూడా పులుసూకూడా తూములో తోసేసింది.


అయినా ఆమెకి శాంతి కల్గటంలేదు.

"రంగా...అన్నమైనా తినకుండా అన్నీ అలా తూములో పారేశావేమే."

తమ్ముడు నిద్రపోయాడని ధైర్యం కలిగింతర్వాత మెల్లగా దగరచేరాడు సీతాపతి.

"నే...తింటేనీకేం...చస్తేనీకేం"

"అబ్బబ్బ... వాడువింటే ...వాడు యెల్లి




"తద్దినంలాగా తగులడ్డాడు... పానకంలో పుడకలాగా" అనుకుంటూ.

నిజంగా తనకి వంటరాకనా అలా చెప్పింది... రుచిరుచిగా చేసిపెడుతూంటే ఈ మరిది లక్ష్మణయ్య మరి కదలడేమో అని భయం. ఇంత చిన్నఇంట్లో మనసుతీరా ఒక్క నెలన్నా తమ భార్యాభర్తలిద్దరూ గడపనేలేము. అప్పుడే ఈ శవిగ్రహం తయారు. అన్నకోపంతో అన్నం పలుకుగా పులుసు కాటుపోయేటట్లు చేసి, కూర మాడ్చి పెడుతోంది. విస్తరినిండా తన కసితీరా.

సీతాపతి మారు మాటడకుండా మింగేస్తుంటే చిన్నాకి వళ్ళు మండిపోతోంది. అన్నగారి అవస్థతకి.

"అన్నయ్యా...ఆ పరమాన్నం తినకురా" అంటూ తాగపోతున్న గ్లాసు లాగేశాడు. పక్కనే భోజనంచేస్తున్న చిన్నా.

"యేం...బాగానే వున్నదిగా!" కళ్ళుతేలేసి అడిగాడు తమ్ముడిని.

కాలం మనదగర వుండొచ్చాడా. రెండు రోజుల భాగ్యానికి యెంత హంగామా చేస్తున్నావ్."

గొంతు సాధ్యమైనంత తగ్గించి అంటూంటే.

"రెండు రోజులేంఖర్మ ... చచ్చేవరకూ వుంచుకో...యెవరిక్కావాలి"

తడినేలమీద ఓ చీరె పరుచుకుని కడుపులో కాళ్ళుపెటుకుని వచ్చే దుఖాన్ని ఆపుకుంటూ పడుకుంది.

"రంగా ... కాసిని మజ్జిగన్నా తాగవే" గ్లాసుతో అందిచ్చాడు.

"నాకుమాత్రం బాధగాలేదూ... కాని యేం చేస్తాం" అంటూ తోసేస్తున్నా బలవంతంగాలేపి కూర్చోబెట్టి ఆ కాసినీ తాగించేశాడు.

"నా మనస్సు యెంత బాధపడుతోందో తెలుసా" అన్న భర్త కళ్ళల్లోకి వురిమిచూస్తూ "నీకు మనస్సుకూడా వున్నదీ... ఒట్టి నల్లరాయివి" యెక్కులు పెడుతూనేఅంది.

"వుష్... చిన్నా యెదురుగా ఇలా నువ్వు...

నువ్వు" అనవద్దని చెప్పలా వాడు వెళ్ళి మన వాళ్ళ అందరి దగ్గరా టాం టాం చేస్తే...

"అంటాను"... యింకా అంటాను...నాకేం భయం..." దిండు తోసి పారేసింది.

"అబ్బ యేమిటా మొండితనం... మెడనెప్పి పెటదూ.

రాణీ... రెండు రోజులేగా ఓపిక పట్టు... మరి..." అంటూ దిండు ఆమె తల యెత్తి సరిగ్గా పెడుతూ... ముందుకి వంగాడు.

పక్క పోర్షన్ లోంచి గుసగుసలు వినిపిస్తుంటే చెవులు రిక్కించి వింటూంది రంగనాయకి..

"అబ్బబ్బ... చిన్నాడూ... బుజ్జి ఇంకా నిద్ర పోండేనా— కాస్సేపు ఆగలేయూ...

"వూ... ఇంకాస్సేపు ఆగితే..." ఇంకా యేవో అంటూంటే ఇవతల గదిలోని రంగనాయక్కి వినిపిస్తూనే వుంది.

కోపం అంతా పోయి పట్టలేనంత నవ్వు వచ్చింది రంగనాయక్కి.

సీతాపతి ఆమెనోరు మూసేస్తూ "ఛా నీ నవ్వు వాళ్ళు వింటే యేమను కుంటారు... అసలు యిలాంటివి మనం వింటే పాపం వస్తుంది."

రెండు చెవుల్లోనూ వేళ్ళు పెట్టుకున్నాడు.

పక్క వాటాలోంచి మరేం వినిపించిందో మరీ పగలబడి నవ్వుతోంది రంగనాయకి. సీతాపతి "ఏమిటేమిటని" అడుగుతున్నా ఒక్క అక్షరమన్నా బయట పెట్టకుండా... నవ్వీ నవ్వీ... అలసిపోయింది.

"చీ ఛీ చెవులు యెందుకు మూసుకున్నాను" అనుకుని విచారిస్తూ వుడుకుమోత్తనం వచ్చి. "రంగా వాళ్ళ మాటలు విని నీవు నవ్వేతున్నావ్ నీ నవ్వు వాళ్ళకి వినిపిస్తుంది... ఇంక తెల్లవారనీ పిల్లిమీదా... ఎలకమీదా పెట్టి నిన్ను తిట్టిపోస్తుంది. ఇదిగో నేను మాత్రం కలగచేసుకోను అంతే" లేచాడు సీతాపతి.

"చెప్పలేదనీ వుక్రోషం... మరి చెవులు మూసుకున్నారుగా... పాపం వస్తుంది వినకూడదు." అంటూ తెరలు తెరలుగా వస్తున్న నవ్వుని చివరికి యెలాగైతేనేం ఆపుకుని. ఇలా దగ్గరగా రండి చెప్తాను"

హుషారుగా వంగాడు చెప్పమన్నట్లు.

"అన్నయ్యా...భయమేస్తోందిరా...కుక్కలు అలా అరుస్తున్నా యెందుకు రోడుమీద యెవరో పరుగెత్తుతున్నారు" చిన్నా కేకతో సీతాపతి పాపం భార్య దగ్గర్నుంచి తమ్ముడి దగరికి వెళ్ళిపోయాడు

చిన్నామీద కోపం పట్టలేక తలక్రింద దిండు తీసి శక్తికొద్దీ విసిరి పారేసింది రంగనాయకి.

* * *

అయిదున్నరకి ఆఫీసునించి ఇంటికి వస్తున్న సీతాపతికి మేడ మెట్లమీద రంగనాయకి. క్రింద వేపచెట్టు నీడన చిన్నా తన కోపమే మొకుప చూస్తూ నుంచుని కన్పించారు.

అన్న గారిని చూడగానే కాలరు సరిచేసుకుంటూ వదినవైపు కోపంగా చూస్తూ తలతిప్పి

తన దగ్గరికి గబగబా నడిచాడు చిన్నా. అంత అంటె ముందుగానే పరుగెత్తుకు వచ్చింది రంగ నాయకి.

"అన్నయ్యా... మరే... మరే"

'ఏమిటండి... మరే... మరే..."

"నే చెప్పేది ముందు వినన్నయ్యా .."

"కాదు. నే చెప్పేది వినండి" చిన్నా చెయ్యి లాగి పారేసి భర్తతో అన్నది.

"తన స్నేహితులతో ... నా పేరు... రంగమ్మా.. అంటూ యెందుకు చెప్పాలి. ముందు ఆ విషయం కనుక్కోండి."

"ఏం చెప్తాను తప్పా... అసలు పెళ్ళి శుభ లేఖల్లో "రంగమ్మ" అనేవుంది అందుకే అలా చెప్పాను.

"అదంతా నీ కనవసరం...పెద్ద బొట్టుకోసి పేరు పెట్టినట్టు రంగమ్మట... రంగమ్మా... సింగమ్మాను ..."చేతులు తిప్పుతూ విసురుగా చిన్నామీదికి వెళ్ళింది.

సీతాపతికి తెలుసు రంగనాయకిని "రంగమ్మ" అని అంటే యెంత కోపం వస్తుందో. యెంత హంగామా చేస్తుందో మిరపకాడి కరిచినంత పని చేస్తుంది. తన పేరు పాతపేరని చాలా కోపం. పెద్దైన తర్వాత పేరు మార్చేసుకోవాలని... "సుజాత" అని పెట్టుకుంది. అంతే జ్వరంవచ్చి నాలుగు లంఖణాలు చేసేసరికి రుక్కమ్మ చెంబులు రెండూ వేసుకుని రంగనాయకులుకి ఒట్టం పెట్టు కుంది. "స్వామీ యెలాంటి పరిస్థితిలోనూ నాకూతురు రంగమ్మే" అంటూ అంతటితో ఆ దేవుడు అభయం ఇచ్చాడు. రంగమ్మకి జ్వరం తగ్గింది ఇంక గత్యంతరం లేక రంగనాయకి రంగరాణి అని మార్చుకుంది. కాని ఆ పేరుతో ఒక్కరన్నా పిలవరు. కనీసం భర్తన్నా అలా "రాణీ" అని పిలుస్తాడని ఆశించింది! కాని సీతా పతి "రంగా" అంటాడు.

సీతాపతి ఆ ఇద్దరినీ వారిస్తూ అక్కలోపల తీర్చుకుందాం తగూ. ఈ నడిరోడ్డుమీద ఎమిటి అంటూ ఇద్దరిని బలవంతంగా లాక్కు వెళ్ళాలని ప్రయత్నిస్తూంటే!

"అది కాదన్నయ్యా...నిన్ను చిన్నా అంటె కోపగించుకుంటున్ననా. తనని మాత్రం రంగమ్మ అన్నానని కోపంతో నా "అద్దం" కాస్తా పగుల గొట్టేసింది. వదినకి నేను ఇక్కడ వుండటం కాస్త కూడా ఇష్టంలేదు. నే వెళ్ళి పోతా అన్నయ్యా పంపించేయి." కళ్ళనీళ్ళు నిండాయి చిన్నాకి.

"నువ్వెందుకు వెళ్ళటం... నేనే వెళతా లే... అన్నచెల్లెళ్ళిద్దరూ హాయిగా వండుకుతింటూ కాపురంచుకుని పడుకోండి... అసలు ఆ అద్దం నేను చూడనేలేదు. పొరపాటున కాలు తగిలింది. అంతే" అంటూ ముక్కు చీదేస్తూంటే సీతాపతికి తల కొట్టేసినట్లుగావుంది. ఆ వీధిలో అందరూ వాళ్ళనే చూస్తున్నారు.

"సరేలే... ఆ తర్వాత చెప్పుదువుగానిరండి" అంటూ ఇద్దరినీ చెరోచెయ్యీ పట్టుకుని నడిపించు కుంటూ ఆ మెట్లెక్కి వస్తూంటేగానే శర్మగారి భార్య మూడో అంతస్తునించి దిగ్బాడు చూడిని గుమ్మరించింది.

చెత్తా చెదారంతోనూ, బూడిదతోనూ స్నానం చేసిన ముగ్గురిని ఇరుగూ పొరుగూ నోళ్ళుతెరిచి చూస్తుంటే రంగనాయకి అపర కాళిలాగా పరుగు పెట్టింది మూడో అంతస్తులోకి. చీపురుతో సహా శర్మగారిఇంటిలో దూరింది.

చిన్నాని, సీతాపతినీ చూస్తున్న ప్రతివాళ్ళు మొదట వులిక్కిపడి ఆ పైన పొట్టచెక్కలయే టట్లు నవ్వుతూ వుంటే చేతికి అందినవి విసిరేస్తూ ఇంట్లో దూరాడు చిన్నా. అతన్ని అనుసరించాడు సీతాపతి.

పోట్లాడి పోట్లాడి అలిసిపోయి ఆనవాలుగా కాలకొడ్డ రంగనాయక్కి చిన్నా యెదురుగా అద్దం తీసుకొచ్చి పెట్టున్నాడు. రంగనాయకి కోపంతో ఆ అద్దాన్ని నప్పునలాగేసి మరిది ముఖంపైపు. తిప్పుతూంటే చిన్నా దాటువేంచి సీతాపతి తొంగి చూస్తున్నాడు. అపర కాళిలాగ గంతులేస్తున్న రంగనాయకి హటాత్తుగా గోడనున్న నిలువుటద్దం లోకి చూసుకుంది. తన ప్రతిబింబాన్ని చూస్తుంటే కోపం అంతాపోయి పగలబడి నవ్వుతూ యేమంటోయ్.. ఇలారండి అంటూ అన్న దమ్ముల ఇద్దరినీ వరసగా నుంచో పెట్టింది. ముగ్గురూ నవ్వీ నవ్వీ కళ్ళల్లో నీళ్ళు తిరుగు తూంటే అమ్మా..." అంటూ కూలబడ్డారు.

* * *

చిన్నాని పెంచేసుకుని పూరంతా తిప్పేస్తు న్నాడు అని అసూయతో పూగిపోతూ భర్తతో మాట్లాడటం మానేసింది రంగనాయకి.

చిన్నా గర్వంగా తల యెగరేస్తూ" అన్నయ్యకి నేనంటేనే ఇష్టం" అన్నట్లు చూసేవాడు.

"చిన్నాతోపాటు నేనూ వస్తే యేంపోయింది పూరుకోలేక అడిగేసింది. ఇప్పుడువద్దు. వాడికి గిరగిరాతిప్పి చూపించి పంపించేస్తాను. ఆ తర్వాత మనం ఇద్దరం ఒక్కో ఆదివారం ఒక్కోచోటుకి సరేనా? "నవ్వాడు సీతాపతి. ఏమి అక్కర్లా... ఈ పూరు చూడకుంటే నేనం చచ్చిపోను." బిగుసుక్కూర్చునేది రంగనాయకి.


ఒకరోజు రంగనాయకి జర్లినచీరె "మా ఆయనకి చూపించి తిరిగి ఇచ్చేస్తా" అంటూ రెండో అంతస్తులోని రత్నావళి తీసుకు వెళ్ళి వారం రోజులైనా తెచ్చి ఇవ్వలేదు. అడి గితే ఏమనుకుంటుందో అని భయంతో పూరు కుంది.

రత్నావళి చెల్లెలు పువ్వుల చీరెని కట్టుకుని సినిమాకి వెళ్ళటం ఆ రోజే సీతాపతి రంగ నాయకి ఆ సినిమాకే వెళ్ళటం జరిగింది.

ఇంక ఇంటికివచ్చిన తర్వాత మొదలైంది రామరావణయుద్ధం.

"చీరె చూపించిఇస్తా" అని తీసుకుని సోకిదేం బుద్ధి..." అంటూ విలకేసింది రంగనాయకి.

"ఈ రోజేవాళ్ళా ఈ సినిమాకే తగలడాలా అని మనస్సులో తిట్టుకుంటూ "యేవో చిన్నపిల్ల




మనసుపడిందని ఇచ్చాను. ఇస్త్రీ చేయించి ఇస్తాలే ... ఈ కాస్తకే ఇంత రాద్ధాంతం చెయ్యాలా .."

"సిగ్గు వుండక్కర్లా... పూరివాళ్ళని కట్టు కునేందుకు.. బుద్ధిలేని మనుష్యులు" చిరచిరలాడు తుంది రంగనాయకి.

ఇంతలో రత్నావళి మొగుడు యెక్కడనించి వచ్చాడో దబదబా వాయించాడు భార్యని "ఇలాంటి వెధవపనులు చేస్తావా .. మరోసారి" అంటూ. శోకాలు మొదలు పెట్టింది రత్నావళి. తనగొంతుకు గొంతుకప్పి "నేనేనా అంత తేలికగా వున్నాను. యే మాట పడితే అది అనటానికి. మొన్న క్రింద గదిలో వాళ్ళ ఆర్గాన్డీ చీరె చూస్తాం అంటూ తీసుకెళ్ళి నలుగురుతోటి కొదిషాపు నాలుగు రాత్రులూ సింగారిస్తే నోరుమూసుకున్నావే. వంటఇంట్లో కావలసి వున్న అంట్ల ఎదురూపా ములు అప్పు పట్టుకెళ్ళి యేగ్గించేం చేశావూ. ఆ నూతివగ్గరావిడ మూడు గ్లాసులు పంచపాత్ర

# ఒంటిస్తంభం మేడలో ఒకటిన్నరగది

పట్టుకెళ్ళి "నే తీసుకోలా" అంటూ యేగేస్తే యేం చేశావు. అసలెప్పుడూ ఇలాంటివి చెయ్యనే చెయ్యను. వదేళ్లీ ఇచ్చేయి మనం కొనుక్కుందాం అంటే విన్న ఈ దిక్కుమాలి నవి- అసలు వీళ్ళు నా పాలిట పిల్లలుకాదు రాక్షసులు."

రంగనాయకి రెచ్చిపోయింది. "చేసిన తప్పు చాలక ఇంకా యేమేమో వాగుతావేం... నాకా చీరె అక్కర్లా. దాని ఖరీదు 75 రూపాయలు కక్కు ముందు. ఇవ్వకుంటేనా పునాది లేపేస్తా."

"వదినా మీకు రాకుంటే నేను వండుతాను!"



"అమ్మో... నాయనో... నేనెక్కడ తెత్తునే అమ్మా అంతడబ్బు... నీకో దణ్ణంతల్లి నీ చీరె నువ్వే తీసేసుకో... నే డబ్బు ఇవ్వలేను" అంటూ అప్పుడే ఆ గదిలో కాలుపెట్టిన పుష్ప కొంగు పట్టుకుని బరబరా లాగేసి రంగనాయకి ముఖాన పారేసింది.

పుష్ప అక్కగారి అఘాయిత్యాన్ని తట్టుకోలేక రెండు చేతులూ గుండెలకి అడ్డుపెట్టుకుని లోపలికి పారిపోయింది.

సీతాపతి, చిన్నా ఆ ద్రౌపదీ వస్త్రాపహరణం చూడలేక కళ్ళు మూసుకున్నారు.

కాపరాలున్న వాళ్ళంతా గుసగుసలు పోతూంటే రంగనాయకి ముఖాన నెత్తురు చుక్క లేదు.

కొందరు రంగనాయకిని సమర్థిస్తుంటే, మరి కొందరు రత్నావళిని సమర్థిస్తున్నారు.

రత్నావళి భర్త భార్యనీ, పిల్లలనీ గది లోపలికి తోసేసి తలుపు గడియ బిగించేశాడు.

సీతాపతి కాల రుద్రుడిలాగా భార్యని బరబరా లాక్కెళ్ళాడు. "ఆవిడ చెప్పిందంతా నిజమేనా" అంటూంటే రంగనాయకి గజగజా వణికిపోయింది.

"చూసి మళ్ళీ ఇస్తా.. అంటే ఇచ్చాను. వాళ్లు బాగుందని కట్టేసుకుంటారని తెలియదు... నలుగురూ కటుకుని పాడు చేసేసి ఇచ్చారు."

"నాకు తెలియకుండా ఇంకా యెన్ని చేశావ్" పళ్ళు కొరుకుతూ చెయ్యి యెత్తాడు.

"అన్నయ్యా...వదిన్ని కొట్టకన్నయ్యా... వదిన చాలా మంచిదే కాని ఏం తెలియదు... పాపం అన్నయ్యా" బావురుమన్నాడు చిన్నా.

రంగనాయక్కి కళ్ళు గిర్రున తిరిగినాయి.

"తెలియదురా, దీనికి తెలియదు. రాక్షసిలాగా అరవటం తెలుసు. కాపరం దిద్దుకోవటం తెలియదుగాని... మిగతా వన్నీ తెలుసు. ఆ మహాతల్లి ఒక్క కూతురని గారాబం చేసి నన్ను వుద్ధరించేందుకు పంపిందిగా! ఇల్లు దిద్దుకోకుంటె మరెందుకు. నా నెత్తికెక్కేందుకా ఇక్కడ. దరిద్రం మొహంది." విసురుగా వెళ్ళిపోయాడు సీతాపతి. పొంగి పొర్లి వస్తున్న దుఃఖాన్ని పమిట కొంగు నోట్లో కుక్కుకుని ఆపుకుంటోంది.

'వదినా...యేడవకు. నువ్వు యేడుస్తూంటే నాకూ దుఃఖం వస్తోంది." దగ్గరగా వచ్చాడు చిన్నా.

"చిన్నా..." ఇంకా యెక్కువైంది రంగనాయక్కి దుఃఖం

* * *

రేడియోలో పాట "గుంతలకిడి గుమ్మా... గుంతలకిడి గుమ్మా" ఆ మేడలోని ముప్పై మూడు రేడియోలూ మత్తెక్కిపోతూంటే రంగనాయకి తల గిర్రున తిరిగిపోతోంది. చిన్నా, అతని స్నేహితులూ ఆ పాటతో శ్రుతి కలిపి గొంతులేస్తూ ఊగిపోతున్నారు. బాలీ దాని స్నేహితులూ మూడో అంతస్తు విరిగి మీదపడేటట్టు ఎగురుతూంటే వయస్సుమీరిన వాళ్ళుకూడా అన్నీ మరిచి చిన్నా, బాలీతోపాటు అడుగు కలిపారు...

ఆ మేడలోని హడావిడిని చుట్టుపక్కల అందరూ విచిత్రంగా చూస్తూ నుంచున్నారు.

రంగనాయక్కి తలా మంచం... గదీ... ఆ మేడా కదిలిపోతున్నట్లు ముందుకీ వెనక్కీ ఊగుతున్నట్లు యేమోగా అయిపోయింది.

"చిన్నా... ఏమిటాగోలా... బుద్ధిలేదూ" గట్టిగా అరిచింది.

అసలు సంగతి క్రితంరోజు జరిగిన రభసకి సీతాపతికి కోపంవచ్చి భోజనం మానేస్తే తనూ మానేసింది అందువల్ల నీరసం ముంచుకొచ్చి అలాగయిపోతున్నది.

చిన్నా వదినగారి మాట వినిపించుకోకుండా బాలీతో డాన్సు చేస్తున్నాడు.

"చెప్తుంటే నీకు కాదూ... బరి తెగించి ఆడపిల్లతో డాన్సు చేస్తావా...? అంటూ చెంప పగలగొట్టింది.

ఇంతలో రికార్డు ఆగిపోవటం అందరి హుషారూ కాస్త తగ్గటంతో చిన్నాకి దెబ్బ తగిలేసరికి భయపడి తోకముడత పెట్టారు.

రంగనాయక్కి ఆయాసం ముంచుకొస్తోంది. ఆకలీ... నీరసం... సీతాపతిమీద పట్టలేని కోపం, చిన్నామీద పట్టలేని కసీ....ఇవ్వీ ఆమె గుండెల్లో నిండి... ఇంతింతై... వటుడింతై ఆకాశానికి భూమికీ నరివద్దంత ఆక్రమించుకున్నాయి.

దెబ్బ పడటంతో చిన్నా బావురు మన్నాడు.

"అన్నయ్యా రానీ... నీ పనిపట్టిస్తా" అంటూంటే... "నేనుచూస్తా నీ పని... అసలు మీ ఇద్దరి వ్యవహారం ఈ రోజు తేల్చేస్తా" అన్నట్లు తల ఎగరేసి మంచంమీద వాలిపోయింది రంగనాయకి.

(సశేషం)